
# మానవత బ్రతికే వుంది!

కె. సీతాలక్ష్మి

చల్లని సాయం సమయం. పంట పొలాల నుండి వచ్చే చల్లని పిల్లగాలులతో ఆ పల్లెటూరి వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. గణగణమని స్కూలు గంట మ్రోగింది. పిల్లలు ఆనందంతో కేరింతలు కొడుతూ తమ ఇండ్లకు పరుగులెత్తుతున్నారు. త్వరగా తల్లి ఒడికి చేరాలన్న వారి ఆత్రుత, ఆరాటాలకు నవ్వుకుంటూ వారితో పాటు నడక సాగించింది టీచర్ మధురిమ.

త్వరలో ఇన్‌స్పెక్షన్ జరగబోతున్న కారణాన మధ్యాహ్నం వర్క్ ఎక్కువగా వుండి ఇంటికి వెళ్ళి పాపను చూసిరావడానికి కూడా కుదరలేదు. 'పాప బెంగ పెట్టుకుందో, ఏమిటో వెళ్ళగానే పాపకు పాలు పట్టాలి' అనుకుంటూ ఇల్లు చేరింది.



ఇంటిలో అడుగుపెట్టగానే ఉయ్యాలలో చేతులు వూపుతూ పాప కన్పించింది. ఆయా పక్కనే మంచం మీద కూర్చుని వుంది. ఆయాను పంపించి వేసి పాపను ఎత్తుకుని ముద్దాడింది. 'ఇక పడుకోరా' అంటూ స్టౌ మీద పాపకు పాలు పెట్టింది. చల్లని నీటితో మొహం కడుక్కుంటుంటే పక్కింటావిడ 'టీచర్ మీకు ఉత్తరం వచ్చింది' అంటూ ఇచ్చి వెళ్ళింది. దస్తూరి తండ్రి రాఘవరావు గారిది. ఉత్తరం విప్పి చదవాలంటే భయమేసింది. తన నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్రాశారో, లేక మందలిస్తూ వ్రాశారో? తల్లిదండ్రులకు తనంటే ప్రాణం. స్టౌవత్తి తగ్గించి ఉత్తరం విప్పి చదవడం ప్రారంభించింది.

మధూ,

నీ ఉత్తరం ఈ రోజే అందింది. సమాధానం ఏమి వ్రాయాలో తోచలేదు. చిన్నప్పటి నుంచి నిన్ను మా గుండెలపై పెంచాం. బాధంటే ఏమిటో తెలియకుండా ఎప్పుడూ చలాకీగా నీ మట్టూ ఆనంద సెలయేళ్ళు పొంగిస్తుంటే మేమూ నిన్ను కన్న తల్లిదండ్రులుగా మురిసిపోయాము.

అమ్మా, మాది కులాంతర వివాహం కదా. మా వివాహానికి పెద్దలు అంగీకరించని కారణంగా అందరిని వదులుకొని మా ప్రేమను పండించుకోవలసివచ్చింది. పెళ్ళికి ముందు రోజు నీ అమ్మ 'మీ పిల్లలు ఏ కులం' అంటే ఏం చెబుదాము అని అడిగింది. నేను ధైర్యంగా 'సమత మా కులం, మమత మా మతం, మానవత మా అభిమతం అని గర్వంగా చెబుదాం' అన్నాను. 22 సంవత్సరాల మా దాంపత్యంలో 'కులం, మతం' అన్న ఈ అడ్డుగోడలు మమ్మల్ని ఏ మాత్రం వేరుచెయ్యలేదు. కాని నీ చదువులు అయిపోయి నీ పెళ్ళిళ్ళ దగ్గరకు వచ్చేసరికి ఎన్ని సమస్యలు వచ్చాయో నీకు తెలియంది కాదు.

తల్లిదండ్రులు తమ స్వంత బిడ్డలనే స్వచ్ఛమైన ప్రేమతో పెంచలేకపోతున్న ప్రస్తుత తరుణంలో ఓ అనాథను నీ బిడ్డగా పెంచుకుంటానంటున్న నీ గొప్ప హృదయాన్ని నేను అభినందించకుండా వుండలేకపోతున్నాను. కాని, 'నా బిడ్డ' భవిష్యత్తు ఏమిటి? అన్న స్వార్థం నన్ను నీ నిర్ణయాన్ని పూర్తిగా హర్షించనీయకుండా చేస్తుందమ్మా! మరోసారి ఆలోచిస్తావు కదూ?

— నీ నాన్న

ఉత్తరం మరోమారు చదివి టేబుల్‌పై పెట్టి ఆలోచనలలో పడింది మధురిమ. టీచరుగా ఈ ఊరికి వచ్చిన ఆరు నెలలలో ఎన్ని మార్పులు? తానే వాడైనా పాపను తానే పెంచవలసి వస్తుందని వూహించిందా!

ఉద్యోగ నిమిత్తం మొట్టమొదటిసారిగా కుటుంబ సభ్యులను వదిలి ఈ ఊరు రావలసి వచ్చింది. ఒంటరిగా ఫీలవుతున్న తనకు పరిచయమై హృదయానికి చేరువైన ఒక్కగానొక్క స్నేహితురాలు అనూరాధ.

అనూరాధ గుర్తుకు రాగానే ఆమె కన్నులు అశ్రుపూరితమయ్యాయి. ఆమె జ్ఞాపకాలు తన హృదయంలో నిత్యనూతనంగా మిగిలే వున్నాయి. జీవితంలో అనుభూతులుగా చెప్పుకోవడానికి, ఆనందించడానికి, వేదన అనుభవించడానికి కొన్ని

మాత్రమే మిగిలిపోతాయి. అలాంటి అనుభూతుల్ని మిగిల్చి తన చేతులకు అందనంత దూరం, తన కన్నులు చూడలేని ఏ శూన్యంలోకో ఆమె వెళ్లిపోయింది.

మధురిమ ఆలోచనలు ఆరు నెలల వెనకకు వెళ్ళాయి. డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే ప్రైవేట్‌గా బి.ఇడి. ప్యాసింది మధురిమ. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించలేదు. నిరుద్యోగ భూతం అడుగడుగునా భయపెడ్తుంటే, వెళ్లిన ప్రతి ఇంటర్వ్యూ ఫెయిలవుతుంటే క్షణమొక యుగంగా, నిర్లిప్తంగా సంవత్సరం రోజులు గడిచిపోయాయి. ఏ వ్యాపకమూ లేకుండా 20 సంవత్సరాలు నిండిన ఓ ఆడపిల్ల ఇంట్లో కూర్చోవాలంటే ఎంత బాధో అనుభవించిన ఆమెకు సుపరిచితమే. ఇంట్లోని స్నేహపూర్వక వాతావరణం ఆమెను కొంతవరకు ఊరడించేది. ఎప్పుడూ నవ్విస్తూ సరదాగా వుండే తమ్ముడూ, చెల్లెలూ, ఎన్ని సమస్య లెదురైనా భరిస్తూ తమ హృదయాల్లో దాచుకునే తల్లిదండ్రులు వుండడం నిజంగా తన అదృష్టం అనిపించేది మధురిమకు.

మనుష్యుల మధ్య అనురాగబంధాలు తరిగి, వ్యాపార బంధాలు పెరుగుతున్న నేటి కాలంలో ఇలాంటి కుటుంబాలు అరుదే!

తండ్రి వివాహ ప్రయత్నాలు చేశాడు. మధురిమ తల్లిదండ్రులది వర్ణాంతర వివాహం కావడం చేత కులం దగ్గర సమస్య ఎదురైంది. వివాహ విషయంలో పూర్తి స్వతంత్రం తమకున్నా, వుపయోగించునే అవకాశమే రాలేదు మధురిమకు. మధురిమ కాలేజీలో చదివేటప్పుడు అమ్మాయిలతో ఎంత సహజంగా మాట్లాడేదో అబ్బాయిలతోనూ అంత సహజంగా స్నేహం చేసేది. కాని కొంచెం నవ్వుతూ మాట్లాడగానే ఆమె మనస్సేమిటో, భావాలేమిటో ఆలోచించకుండా కళ్ళు, ముక్కు, చెవులు వర్ణిస్తూ ఉత్తరాలు వ్రాయడం ప్రారంభించేవారు. అందాన్ని పొగిడే మగ వాళ్ళంటే మధురిమకు చాలా చిరాకు. 'ఈ గొడవంతా ఎందుకులే' అనుకుని అబ్బాయిలతో అవసరాన్ని మించి చనువు పెంచుకోలేదు. భావాలు పంచుకొనేంత స్నేహం ఎవ్వరితోను ఏర్పడని కారణంగా వివాహ బాధ్యత తండ్రిపైనే పెట్టింది మధురిమ. ఆధునిక భావాలున్న ఆమె తండ్రి కట్న కానుకలు ఇవ్వడానికి ఇష్టపడని కారణంగా ఎవ్వరూ ముందుకురాలేదు.

తాత్కాలికంగా వివాహ ప్రయత్నాలు మానివేసి ఉద్యోగం కోసం తీవ్రమైన ప్రయత్నాలు చేశారు. మధురిమకు చిన్న పిల్లలంటే చాలా ఇష్టం. టీచరుగా ఉద్యోగం చెయ్యాలన్న ఉద్దేశంతోనే బి.ఇడి. చేసింది. ఆమె అభిరుచికి తగిన ఉద్యోగమే దొరికింది చివరకు. రాఘవరావుగారు ఎవరి జీవితం వారి

> **ఇదీ నిజం**
>
> ఆకాశంలోని మెరుపులో 12,000 సెంటీగ్రేడు డిగ్రీల వేడి వుంటుంది. ఆ మెరుపు సగటున 37 మైళ్ళ పొడవు 6 అంగుళాల వ్యాసార్థం కలిగి వుంటుంది.


చేతుల్లో పెట్టాలని సిద్ధాంతం కలవారు. తండ్రిగా తన పిల్లలను ఎప్పుడూ శాసించలేదు. స్నేహితుడుగా సంచరించాడు. అందుకే ఆ ఇంట్లో అందరికి అతనంటే మంచి గౌరవం.

తన వాళ్ళను వదిలి వచ్చిన కొత్తలో ఆమెకు చాలా బాధగా వుండేది. అంతా కొత్త. రోజూ స్కూలుకు వెళ్ళి వచ్చాక చల్లగాలికి కొంచెం సేపు షికారుకు వెళ్ళడం అలవాటు చేసుకుంది. ఆమె వుంటున్న ఇంటికి కొద్ది దూరంలో అనూరాధ వాళ్ళ ఇల్లు వుండేది. అనూరాధను చాలాసార్లు దూరం నుండి చూసింది మధురిమ. ఆమె బట్టలు కుడుతుందని స్కూలుకు వెళ్తూ, వస్తూ వాళ్ళ ఇంటి దగ్గర వినబడే మిషన్ శబ్దాన్ని బట్టి అర్థం చేసుకుంది.

ఆగస్టు 10న తన పుట్టిన రోజుకు బట్టలు తీసుకుని జాకెట్లు కుట్టించుకోవాలని మొట్టమొదటి సారిగా అనూరాధ ఇంటికి వెళ్ళింది మధురిమ. నవ్వుతూ అనూరాధ ఎదురైంది. ఆమె వైపు కుతూహలంగా చూసింది మధురిమ. అలంకరణలో ఏదో లోపం కన్పించింది. ఆమె మొహాన బొట్టు లేదు. 'ఇరవై రెండేళ్ళ కంటె మించని ఇంత చిన్న వయస్సులో భరించలేని ఈ వైధవ్యమా?' హృదయాంతరాళాలు బాధతో బరువెక్కగా మళ్ళీ కలుస్తానని చెప్పి ఇల్లు చేరింది.

సున్నితమైన మనః ప్రవృత్తి కలది కావడం చేత మధురిమకు ఆమె గుర్తొచ్చినప్పుడల్లా 'ఆమె కోసం నేనేదైనా చేయగలిగితే బావుణ్ను' అనిపించేది.

ఆమెతో పరిచయం పెంచుకోవాలని, ఆమె జీవితంలోని అగాధానికి కారణం తెలుసుకోవాలని మధురిమ మనస్సు తహతహలాడేది. ఆమెను అప్పుడప్పుడు పలకరిస్తూ క్రమంగా పరిచయం పెంచు




కుంది.

జీవం లేని ఆమె నవ్వు, ఆమె నిర్లిప్తత మధురిమను కలవరపరచేది. అనూరాధ తనకేమౌతుంది? ఆమెవరు? తనెవరు? ఆమె కోసం తనెందుకింత బాధపడడం!

ఈ ప్రశ్నలకు సమాధానం దొరక్కముందే వారి పరిచయం స్నేహంగా మారింది. ఒకరి మనస్సులోని అభిప్రాయాలు మరొకరు చెప్పకునే చనువు ఏర్పడింది. అనూరాధ తన జీవితం గురించి పూర్తిగా చెప్పిన రోజున తన కన్నీటిని బలవంతంగా కూడా ఆపుకోలేకపోయింది మధురిమ.

అనూరాధ తండ్రి రమణయ్య. ఆర్థికంగా చితికిపోయిన సంసారం. అతడు సోమరితనం, వేదాంతం బాగా పట్టుబడ్డ వ్యక్తి. ఇద్దరు ఆడపిల్లలు, ఒకబ్బాయి. అతని క్రమశిక్షణ లేని పెంపకం కొడుకును రౌడీగా తయారుచేసింది. తండ్రి మందలించాడన్న కోపంతో ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు. దారిద్ర్యం ఏ ఒక్కర్నీ హైస్కూలు చదువులకు వెళ్ళనివ్వలేదు. రోజూ ఒక్క పూటైనా పస్తులుండాల్సిన ఆ కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లి చెయ్యడమంటె సాధ్యమా!

వయసొచ్చిన ఆడపిల్లను గుండెపై కుంపటిలో పోల్చే సమాజం మనది. రమణయ్య కూడా ఈ సమాజంలోని మనిషే కాబట్టి కూతుళ్ళకు పెళ్ళి చెయ్యాలని చాలా హైరానాపడ్డాడు.

కార్లో, గొప్ప కట్నం ఇవ్వగల వాళ్ళకే పెళ్ళి కావడం కష్టమవుతున్న ప్రస్తుత తరుణంలో రమణయ్యలాంటి పూటగడవని వ్యక్తికి అల్లుళ్ళు దొరకడం సులభమా!

ఎలాంటి వాళ్ళకైనా ఇచ్చి గుండెలపై కుంపటి దించుకుందామన్న అతని ప్రయత్నం ఫలించి తారసపడ్డారు ఇద్దరు వరులు. బంధుజనం సాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన కారణంగా వివాహానికి ముహూర్తాలు నిర్ణయించారు. పెళ్లి మరో రెండు రోజులే వుందనగా అనూరాధకు నిర్ణయించిన వ్యక్తికి టి.బి. అని తెలిసింది. అనూరాధ గుండె పగిలింది. రమణయ్యకు ఏమి చెయ్యాలో పాలుపోలేదు.

తను ఎంత కష్టపడ్డా ఆమెకు పెళ్లి చెయ్యలేడనేది వాస్తవం.

"మందులు వాడుకుంటున్నాడుగా! అదే తగ్గుతుందిలే" అన్నారు బంధుజనం.

తనకు అన్యాయం జరగబోతోందని తెలిసీ అనూరాధ నోరెత్తలేదు.

"తలరాత ఎలా వుంటే అలా జరుగుతుంది" అనుకుని తలవంచుకుని అతని చేత తాళి కట్టించుకుంది.

పెళ్ళైన సంవత్సరానికే ఆమెకు పాప పుట్టడం, భర్తకు జబ్బు మరీ ఎక్కువ కావడం జరిగాయి.

డాక్టర్లకు ఫీజులిచ్చి వైద్యం చేయించగల స్తోమత వుంటే ఆనాడు అతన్నే పెళ్ళి చేసుకోవలసిన అవసరం ఆమెకు వుండేది కాదు. జబ్బు, దరిద్రం తోడుకాగా త్వరలోనే కన్నుమూశాడు అనూరాధ భర్త. ఆ చిన్న వయస్సులోనే అన్ని సుఖాలకు, పసుపు కుంకుమలకు దూరమైంది.

జీవితంపై విరక్తి, దరిద్రంపై కసి పెరిగాయి ఆమెలో. తానూ చచ్చిపోవాలన్న కోరిక ఎన్నోసార్లు కల్గినా పాప ఆమె నిర్ణయానికి ప్రతిబంధకమయింది. ఎడారిలాటి తన జీవితానికి పాప ఆశాకిరణం కాగా, జీవితంపై పోయిన ఆశను పెంచుకుంటూ టైలరింగ్ నేర్చుకుంది అనూరాధ.

ఒక మనిషి తన తోనన తాను బ్రతుకుతున్నా వూరుకోరు తోటి మనుష్యులు. వయస్సులో వున్న అనూరాధ లాటి వాళ్ళు పురుషుని అండ లేనిదే బ్రతకడం కష్టం. ఆర్థిక, సామాజిక సమస్యలు ఆమెకు రోజురోజుకు ఎక్కువ కాసాగాయి. మగవాడి ఆకలి చూపులకు తట్టుకోలేక విలవిల్లాడింది అనూరాధ.

ఉన్న సమస్యలకు తోడు మరో కొత్త సమస్య ఎదురైంది ఆమెకు. చెల్లెలు డెలివరీకి పుట్టింటికి రావడంతో ఆమెతో పాటు మరిది కూడా వచ్చాడు. అతని కళ్ళు అనూరాధపై పడ్డాయి. ఆమెను వేధించడం ప్రారంభించాడు. తల్లిదండ్రులు అతనికి కోపం వస్తే చిన్న కూతురు జీవితం ఏమవుతుందో నన్న భయంతో చూసీ చూడనట్లు వూరుకున్నారు.

ఆమె ఎవ్వరితో ఏమని చెప్పుకోగలదు?

"నిన్ను ఏ లోటూ లేకుండా చూసుకుంటాను" అన్నాడు ఓ రోజు బతిమాలే ధోరణిలో.

అనూరాధకు నవ్వొచ్చింది అతనన్న మాటలకు.

ఆమె పరిస్థితులు జటిలంగా వున్న స్థితిలోనే ఆమెకు మధురిమతో స్నేహం ఏర్పడింది.

చీకటి నిండిన అనూరాధ జీవితంలో చిరుదీపం మధురిమ స్నేహం.

మధురిమ ఆమె పరిస్థితులను అర్థం చేసుకుని ఓదార్చి ధైర్యం చెప్పి వీలైనంత ఎక్కువ కాలం ఆమెతో గడుపుతూ ఆమెను ఒంటరితనానికి బాధామయమైన ఆలోచనలను దూరం చేసింది. రాత్రులు తన ఇంట్లోనే వుండే ఏర్పాటుచేసి మరిది బారి నుండి రక్షించగలిగింది.

ఒక మనిషి జీవితానికి, భద్రతకు మరో మనిషి ఎంతకాలం, ఎంతవరకు భద్రత వహించగలదు?

ఒకరోజు మధురిమ స్కూలు నుండి వచ్చేసరికి అనూరాధ ఏడుస్తూ వుంది. మధురిమ ఎంతో బతిమాలగా "మధూ, నేను బ్రతకలేను. నేను చనిపోతే నా పాపను ఏ అనాథ శరణాలయంలోనైనా చేర్పిస్తావు కదూ" అంది.


ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి తన

## మాట్లాడే మూగ పేటిక

టీచర్ (పిల్లలతో) టెలిఫోన్ ఉపయోగం చెప్పండర్రా!

ఒక బాలిక: అతిథులు, మిత్రులతో కాఫీ, టీ, కూల్ డ్రింక్స్ వంటి మర్యాదల అవసరం లేకుండానే ఎంతసేపయినా మాట్లాడడానికి ఉపకరిస్తుంది టీచర్!

రెండో బాలిక: అభిప్రాయ భేదాలున్నవారు, కలియబడకుండా గంటల తరబడి తిట్టుకోవచ్చు టీచర్! - కె.వి.దుర్గ




పురుష ప్రతాపం చూపించాడట ఆమె మరిది. ఆమెను ఓదార్చడం చాలా కష్టమైంది మధురిమకు. ఆమె జీవితానికి, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూడాలన్న అభిప్రాయం స్థిరపడింది ఆమెలో.


"అనూ, గాలికి దీపం ఆరిపోయిందని మళ్ళీ వెలిగించుకోవడం మానేసి అలాగే చీకట్లో కూర్చుంటామా? అలాగే జీవితం కూడా! మళ్ళీ పెళ్ళిచేసుకుని నీ జీవితంలోనికి వెలుగు తెచ్చుకోవడానికి ఎందుకు ప్రయత్నించకూడదూ!"

"నాకు మళ్ళీ పెళ్ళా! నన్నెవరు చేసుకుంటారు? ఈ మధ్య నీవు మరీ మతిలేని ఆలోచనలు చేస్తున్నావు" అంది అనూరాధ.

"ఎవరైనా ముందుకొస్తే నీకు అభ్యంతరం లేదుగా? నీ పెళ్లి బాధ్యత నా మీద వదిలేసి నీవు నిశ్చింతగా వుండు."

"మొదటిసారి పెళ్లి కావడమే కష్టమైంది నాకు. ఒక పాపకు తల్లినైన నన్ను పెళ్లి చేసుకోవడానికి ఎవరు ముందుకు వస్తారు?"

"మనుష్యులలో మనసతా దృష్టి ఇంకా బ్రతికే వుంది అనూ"




'నిజమే' కాబోలు అని అపోహపడింది అనూరాధ. ఆమెకు జీవితంపై కొత్త ఆశలు చిగురించసాగాయి.

'మంచితనం', 'మానవత్వం' 'ఎదుటి వ్యక్తి బాధలకు స్పందించడం', 'త్యాగం' ఇలాటి పదాలు ఊహలలో అందంగా కన్పిస్తాయే తప్ప, వాస్తవంలో తావుండదన్న నిజం అనుభవంలో కాని అర్థం కాలేదు మధురిమకు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఒక్కరూ ముందుకు రాలేదు. 'పాప లేకపోతే' అన్నారు కొందరు సంస్కర్తలు.

జీవితం వడ్డించిన విస్తరిలా వుండాలని కోరుకునే వాళ్ళను ఇలాటి రిస్కు తీసుకోవాలన్న కోరిక, మనస్సు ఎలా వుంటాయి?

తోటి మనిషి కష్టానికి ప్రతిస్పందించలేని తత్వం మనిషిలో పెరుగుతుంది. తానో సంస్కర్తలా అనూరాధ జీవితాన్ని వుద్ధరిస్తానని చెప్పి ఏమీ చెయ్యలేకపోయిన తన నిస్సహాయతను నిందించుకుంది మధురిమ.

అనూరాధకు మొహం చూపించాలంటే భయమేస్తుంది ఆమెకు.

'నీ ప్రయత్నాలు ఏమయ్యాయి' అని అడిగితే సమాధానం ఆమె వద్ద సిద్ధంగా లేదు. ప్రతి క్షణం అనూరాధను గురించి చింతనతో మనశ్శాంతి లేకుండా మథనపడసాగింది.

ఓ రోజు స్కూలుకు కొత్త టీచరుగా రఘుపతి గారు వేరే వూరు నుండి ట్రాన్స్ఫర్ అయి వచ్చారు. హెడ్మాష్టరు పరిచయం చేయగా అతనితో మాట్లాడుతూ ఫామిలీ విషయాలు అడిగింది.

అతనికి క్రితం సంవత్సరమే భార్య చనిపోయిందట. ముగ్గురు ఆడపిల్లలు బంధువుల ఇంట్లో వున్నారట. 'వాళ్ళ పెంపకం కోసమైనా పెళ్ళి చేసుకోవాలి' అన్నారు.

మధురిమ మదిలో అనూరాధ మెదిలింది.

"నా పిల్లలకు తల్లిలేని లోటు తెలీకుండా పెంచే, తను తల్లి కాకుండా వుండడానికి ఇష్టపడే అమ్మాయి కోసం చూస్తున్నాను" అన్నాడు.

'జీవితంలో కష్టసుఖం అనుభవించిన అనూరాధ అతని పిల్లలకు తల్లిలేని లోటు తీర్చగలదు' ఆమెను గురించి చెప్పి 'ఒక్కసారి ఆమెను చూడండి' అంది.

ఆమెకు ఓ పాప అని చెప్పగానే అనుమానిస్తూ చూడడానికి ఒప్పుకున్నాడు. తన ఇంటికి తీసుకువచ్చి అనూరాధను చూపించింది. అనూరాధ అతని వివరాలు చెప్పగానే ఆనందంగా అంగీకరించింది.

అనూరాధ పాపను చూడగానే అతని మొహంలో ఒక విధమైన అయిష్టతను గమనించింది మధురిమ. కొంచెం సేపు కూర్చుని వెళ్ళిపోయాడు. అతని భావాలను చదవగల తెలివి తేటలు లేని అనూరాధ

## సినిమా క్విజ్

ప్రతి నెల పాఠకుల కోసం సినిమాకు సంబంధించిన ఒక క్విజ్‌ను నిర్వహిస్తున్నాము. ఈ క్విజ్‌లో విజేతలకు నెల నెలా రు.50/-లు బహుమతిగా అందజేస్తాము. విజేతలు ఒకరికన్నా ఎక్కువ మంది వుంటే లాటరీ పద్ధతిలో లక్కీనెంబర్ డ్రా తీసి, అలా గెలుపొందిన వారికి బహుమతి సొమ్ము అందజేయడం జరుగుతుంది.

కార్డుపైన 'సినిమా క్విజ్', ఎడిటర్, 'వనితాజ్యోతి', ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, లబ్బీపేట, విజయవాడ - 520 010 చిరునామాకు పంపాలి.

ఈ ఫోటోలోని నటి ప్రముఖ హిందీ నటి ఎవరు? మీ సమాధానాలు ఈ క్రింది కూపన్‌లో వ్రాసి, దానిని కత్తిరించి ఒక పోస్ట్ కార్డుపై అంటించి మా చిరునామాకు ఈ నెల 10వ తేదీ లోగా అందేలా పంపండి.

### సినిమా క్విజ్/ఎవరు?

నటి పేరు: ..............................

పంపిన వారి పేరు: ..........................

చిరునామా : ...........................



### సినిమా క్విజ్ ఫలితం

అక్టోబర్ నెల సినిమా క్విజ్ ఫలితం ఆర్ కరెక్టుగా చాలామంది వ్రాసారు. వీరిలో లక్కీ డ్రా తీసి ఈ క్రింది వారిని విజేతగా ఎన్నిక చేసాము.

సమాధానం: విద్యావరాయ్

విజేత:

ఆర్. గీత,
నెం. 7, గిరాంజలి 2nd ఫ్లోర్,
గోషాల్‌రోడ్, ములుండ్ (W)
బొంబాయి — 400 080

\- ఎడిటర్

ఆనందంగా ఇంటికి వెళ్ళింది.

మరురోజు స్కూలుకు వచ్చిన మధురిమతో 'సారీ అండి నేను ఆ పాప బాధ్యత తీసుకోలేను" అన్నాడు.

"పాపను మా అమ్మగారు పెంచుతారు. ఆమె బాధ్యతలు పూర్తిగా మేమే భరిస్తాము"

"అయినా నాకు ఇష్టం లేదండి."

ఇక ఏం మాట్లాడాలో తెలియలేదు మధురిమకు.

ఇంటర్‌వెల్‌లో ఆలోచిస్తూ కూర్చుని వున్న మధురిమ దగ్గరకు సైన్సు టీచరు శారద వచ్చింది.

"మీతో ఓ విషయం చెప్పాలండీ" అంది.

"ఏమిటి? కూర్చోండి" అని కుర్చీ చూపించింది.

'ఆ రఘుపతి దగ్గర ఇంత స్వార్థం వుందను కోలేదండీ అని మొదలుపెట్టి, అన్ని విషయాలు చెప్పింది. నిన్న తన ఇంటి దగ్గర నుండి వస్తూ వుంటే శారద ఎదురైందట. తన ఇంటికి ఆహ్వానించిందట. ఆమెను తన పిల్లలకు తల్లి కమ్మని అడిగాడట.' ఇదీ విషయం.

"నీవే మన్నావు?"

"అంత ఖర్మ నాకేమిటండీ. నాకు సంబంధం ఎప్పుడో సెటిలై వుంది. పోనీ అనుకున్నా నాకు మీలాగా సంస్కరణ భావాలేమీ లేవు" అంది.

"మనిషి ఎంత స్వార్థపరుడు!"

తన బిడ్డకాని వాళ్ళను తను ప్రేమించలేడు. ఒక స్త్రీ జీవితాన్ని నిలబెట్టలేడు. కాని చెదిరిన తన జీవితాన్ని నిలబెట్టడం కోసం మరొక స్త్రీ అపురూపమైన తన మాతృత్వాన్ని త్యాగం చెయ్యాలి.

ఎక్కడి న్యాయం?

తను త్యాగం చెయ్యలేని వ్యక్తి మరొకరి నుండి త్యాగాన్ని కోరడానికి అర్హుడా!'

ఆలోచనలతో, తలనొప్పితో నీరసంగా ఇల్లు చేరిన మధురిమకు అనూరాధ ఎదురైంది.

"మధూ, అతను ఒప్పుకున్నాడా?"

మధురిమ తల వంచుకుంది జీవితంలో మొదటి సారి.

"అనూ నేను ఓడిపోయాను నన్ను క్షమించు."

"నా దురదృష్టానికి నువ్వేం చెయ్యగలవు. బాధ పడకు" అని వెళ్ళిపోయింది.

'మనుష్యులలో స్వార్థం పాళ్ళెక్కువ' అన్న నిజాన్ని భరించలేని మధురిమ కన్నీరు చెక్కిలి దాటింది.

ఆ రాత్రంతా బాధపడుతూ ఎప్పటికో నిద్ర పోయిన మధురిమకు తెల్లవారి ఎనిమిది గంటలైనా మెలుకువరాలేదు. పక్కింటావిడ తలుపుతడితే లేచింది.

'అనూరాధ రాత్రి చనిపోయిందటమ్మా' అంది. ఒక్క క్షణం షాక్ తిన్నట్లైంది మధురిమ. నిజాన్ని నమ్మక తప్పదు కదా!

అనూరాధ వాళ్ళింటి ముందు జనం గుమిగూడి వున్నారు. మానవత లోపించిన మనుష్యులు కూడా ఆమె మట్టూ చేరి సానుభూతి తెలుపుతున్నారు.

"నీకేదో ఉత్తరం వ్రాసి పెట్టిందమ్మా" అని అందించాడు ఆమె తండ్రి.

పాపను హృదయానికి హత్తుకుని అనూరాధను ఆ స్థితిలో చూడలేక దుఃఖ భారంతో ఇల్లు చేరింది.

మధూ,

నేను చనిపోతే పాపకు దారి చూపించమని అడిగాను గుర్తుందా? జీవితంలో ఏనాటికైనా వెలుగు వస్తుందన్న ఆశతో బ్రతికాను ఇన్నాళ్ళు. అన్ని భ్రమలు తొలగిపోయాయి. ఈ పేద తల్లి కడుపున పుట్టినందుకు నా బంగారు తల్లి జీవితం నా జీవితం కంటే బాగుంటుందని నేననుకోలేను. నా పాపను నా స్థితిలో చూసి భరించలేను నేను. బాధ్యత మరచి వెళ్ళిపోవడం లేదు. బాధ్యత నీ మీద పెట్టి వెళ్ళిపోతున్నాను.

సెలవు

నీ అనూరాధ

"పాప జీవితం అనూరాధ జీవితంలా కానీయను" అని దృఢంగా నిర్ణయించుకుంది మధురిమ. అదే నిర్ణయాన్ని తన తండ్రికి ఉత్తరం ద్వారా తెలిపింది. తన వూహించినట్లుగానే తండ్రి సమాధానం వ్రాశారు.

ఊయలలో పాప ఏడుపుకు ఆమె ఆలోచనలు చెదిరాయి. వెళ్ళి పాపను ఎత్తుకుంటూ 'మానవతను బతికిస్తానమ్మా నిన్ను పెంచడం ద్వారా' అని అనుకుంది మనసులో.

○

### ఇది నిజం

పురుషుని టెస్టికల్స్ (వృషణాలు) రోజుకు కోటి కొత్త స్పెర్మ్ కణాలను ఉత్పత్తి చేస్తాయి!!!